క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన చింతాల యశోదకు సీఎం సహాయ నిధి చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శుక్రవారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, సీపీఎం నాయకుడు వత్సవాయి జానికీరాములు ఆమె భర్త సత్యానికి అందించారు.

ఎల్‌హెచ్‌పీఎస్ నేత అరెస్ట్

సత్తుపల్లిటౌన్: చలో ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న సత్తుపల్లి ఎల్‌హెచ్‌పీఎస్ నేత నందూ నాయక్‌ను గురువారం అర్ధరాత్రి పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వైద్య శాఖలో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని చేపట్టిన ఆందోళనకు వెళ్లకుండా అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు.

పునరావాసం కల్పించండి



వెంగళరావు నగర్‌లో పర్యటిస్తున్న డాక్టర్ మట్టా రాగమయి

సత్తుపల్లిటౌన్: సింగరేణి బాంబ్ బ్లాస్టింగుల వలన సత్తుపల్లిలోని వెంగళరావు నగర్ కాలనీలో ఇళ్లు దెబ్బతింటున్నాయని, వీరికి పునరావాసం కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం బ్లాస్టింగుల వలన స్లాబ్ పెచ్చులు పడిన ఇళ్లను వారు పరిశీలించారు. సింగరేణి అధికారులు బ్లాస్టింగ్ తీవ్రతను తగ్గించాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు.

వేంసూరు ఎస్సైగా వీరప్రసాద్



ఎస్సై వీరప్రసాద్

వేంసూరు: వేంసూరు ఎస్సైగా వీరప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వేంసూరు విధులు నిర్వహిస్తున్న ఎస్సై సురేష్ బదిలీపై వెళ్లారు.

ఐసెట్ ఫలితాల్లో విద్యార్థి ప్రతిభ



ధనుషను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

వైరా: టీఎస్ ఐసెట్ 2023 ఫలితాల్లో వైరా ఠాగూర్ విద్యాసంస్థల ఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని మంచికంటి ధనుష 94.94 శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో 1754వ ర్యాంకు సాధించింది. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ లు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్మన్ వాసిరెడ్డి సునీత, ప్రిన్సిపల్ సీహెచ్ కృష్ణారావు, లింగారావు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించండి



ర్యాంకర్లను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

సత్తుపల్లిటౌన్: కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని డాక్టర్ కేకేఆర్ సీఎస్ఆర్ ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ చలసాని శ్రీవైష్ణవి అన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు నక్కా మహతి, బి.గేహ్నాచెల్వి, డి.మేఘనలు ఐఐటీ, నీట్‌లలో ఉత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా పాఠశాలలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చైతన్య, హైస్కూల్ హెచ్ఎం నక్కా రాజేశ్వరరావు, వినోద్‌కుమార్, రఘు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణ

ముదిగొండ: లేబర్ కార్డు కలిగిన భవననిర్మాణ కార్మికులకు కార్మికశాఖ, ఎన్‌ఏసీ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని వనంవారికిష్టాపురంలో ఉచిత నైపుణ్య శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్‌ఏసీ ఫ్యాకల్టీ రాంబాబు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు దుంపటి వెంకటేశ్వర్లు, రంగ, శ్రీహరి, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పెనుబల్లి : బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు అన్నారు. మండలంలోని బీజేపీ కరపత్రాలతో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసా వెంకటేశ్వరరావు, ఒరుగంటి రాము, నాగరాజు, శివ, మురళి పాల్గొన్నారు.

అరచేతిలో 'ధరణి' పోర్టల్

- సెల్‌ఫోన్‌లోనే స్లాట్ బుకింగ్‌కు అవకాశం
- సత్వర రిజిస్ట్రేషన్.. ఆ వెంటనే మ్యుటేషన్లు
- రైతులకు తప్పిన తిప్పలు
- ఇప్పటివరకు మండలంలో 3,966 రిజిస్ట్రేషన్లు



తహసీల్‌లో రిజిస్ట్రేషన్‌లో భాగంగా తంబ్ వేస్తున్న రైతు అచ్చారావు



తల్లాడ తహసీల్దార్ కార్యాలయం

తల్లాడ: సమీకృత రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రభుత్వం 'ధరణి'పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో రైతులకు పారదర్శకంగా సేవలు అందుతున్నాయి. మండలంలో ఇప్పటి వరకు 3,996 రిజిస్ట్రేషన్లు జరిగాయి. దీంతో రైతన్నలకు దూరం.. భారం తగ్గింది. దీంతో పది నిమిషాల్లోనే పట్టాదారు పాస్‌బక్ చేతికందుతుంది. రెవెన్యూ చట్టంలో ధరణి రాక ముందు కల్లూరులోని రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. అక్కడకు సాక్షులలను తీసుకెళ్లి రోజంతా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. దానికి తోడు రిజిస్ట్రార్ ఆఫీస్‌లో అదనంగా డబ్బులు ముట్టజెప్పాల్సి వచ్చేది. ఇందంతా లేకుండా స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయంలోనే తహసీల్దార్ల(సబ్ రిజిస్ట్రార్)కు డిజిటలైజేషన్ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల నుంచి అయినా కేవలం ఒక్క క్లిక్‌తో భూముల మార్కెట్ వ్యాల్యూ, ఈసీ, భూమి సర్వే నంబర్‌లతో కూడిన మ్యాప్‌తో సహా తెలుసుకోవచ్చు.

స్లాట్ బుకింగ్ ఇలా..

కొత్త రెవెన్యూ విధానంలో భూముల క్రయ విక్రయాల కోసం మీసేవా, ఇంటర్నెట్ కేంద్రాలతో పాటు సెల్‌ఫోన్‌లో కూడా స్లాట్ బుక్ చేసుకోవచ్చు. స్లాట్ బుక్ చేసేటప్పుడు సంబంధిత భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు భూమి విలువను బట్టి చెల్లించాల్సి ఉంటుంది. స్లాట్ బుకింగ్ సమయంలో వచ్చిన తేదీ సమయానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలి. తహసీల్‌లో ఆ రోజు వచ్చిన రిజిస్ట్రేషన్లను బట్టి రిజిస్ట్రేషన్ చేస్తారు. అక్కడ కొన్నవారు, అమ్మిన వారితో పాటు ఇద్దరు సాక్షులు తంబ్ వేసి ఫొటో దిగాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూరైన వెంటనే తహసీల్దార్ డిజిటల్ సంతకంతో ట్రాక్ పట్టాదారు పాసు పుస్తకం వస్తోంది. దీనిని పోస్టులో రైతు ఇంటికి పంపిస్తారు.

గతంలో కల్లూరుకు.. ఇప్పుడు ఇక్కడే..

ధరణి కంటే ముందు భూములు రిజిస్ట్రేషన్ల కోసం రైతులు కల్లూరు రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లే వారు. అక్కడ పలు మండలాల వారు రిజిస్ట్రేషన్ నిమిత్తం వస్తుండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సరిపోయేది. ఇప్పుడు అలా కాకుండా తహసీల్‌లో తక్కువ సమయంలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఎలాంటి అవినీతి లేకుండానే పాస్ పుస్తకం చేతికొస్తోంది.

పరిష్కరించిన భూసమస్యలు..

పెండింగ్ మ్యుటేషన్స్-461, జీఎల్ఎం-450, నాలా విత్‌అవుట్ పీపీబీ-15, ఖాతా మెర్జింగ్-20, వారసత్వపు పట్టాలు (పాస్‌బుక్ లేనివి)-20, కోర్టు కేసు ద్వారా పరిష్కరించబడిన పాస్‌బుక్-1, టీఎం-33 మాడ్యూల్ ద్వారా పరిష్కరించబడిన సమస్యలు-444

ధరణి రిజిస్ట్రేషన్ వివరాలు..

రిజిస్ట్రేషన్స్-3018, వారసత్వపు పట్టాలు-516, పార్టిషన్స్-62, తనఖా-278, నాలా-92, మొత్తం 3,966 రిజిస్ట్రేషన్లు

బల్క్ ఇష్యూస్: అన్నారుగూడెం రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 68లో 43 ఎకరాలను 50 మందికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు అయ్యాయి.

- బాలపేట రెవెన్యూ సర్వే నంబర్ 75లో 28 ఎకరాల భూమిని 36 మందికి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేశారు.
- ధరణి ఈ రికార్డుల నిర్వహణ పూర్తి పారదర్శకం సురక్షితం.. భూ యజమాని అనుమతి లేకుండా ఎలాంటి మార్పులు చేర్పులు జరగవు. భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకే సమయంలో పూర్తవుతుంది. చిన్న చిన్న సమస్యలను 33 రకాల మాడ్యూల్స్ ద్వారా పరిష్కరించబడతాయి.

సులభంగానే రిజిస్ట్రేషన్ అయింది..



ధరణి ద్వారా స్లాట్ బుక్ చేసుకున్నాను. ఆ తర్వాత తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన కొద్ది సేపటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయింది. వెంటనే తహసీల్దార్ పట్టాదారు పాస్‌బుక్ అందించారు. గతంలో కల్లూరు రిజిస్ట్రార్ ఆఫీస్ కంటే ఇక్కడ సులభంగా ఉంది. సమయం ఆదా అవ్వడంతో పాటు దూరా.. భారం తగ్గింది.

– గణేశుల రమేష్, రైతు, నూతనకల్,

రైతుకు భరోసాగా ధరణి..



ధరణి పోర్టల్ రైతుకు భరోసాగా నిలిచింది. ఈ పోర్టల్ ద్వారా అన్ని రకాల భూముల సమాచారం, పారదర్శకంగా రికార్డులు నిర్వహణ, రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్లు 15 నిముషాల్లోనే పూర్తి అవుతున్నాయి. ఈ పాస్‌బుక్ ద్వారా రైతులు వెంటనే రైతుబంధు, రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చు.

– గంటా శ్రీలత, తహసీల్దార్, తల్లాడ

సబ్సిడీపై ఎల్ఈడీ బల్బులు పంపిణీ



బల్బులు పంపిణీ చేస్తున్న ఏడీఈ అనురాధ

మధిర: మధిర విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం వద్ద సబ్సిడీపై ఇచ్చే ఎల్ఈడీ బల్బుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఏడీఈ ఎం.అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ కౌంటర్ ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎల్ఈడీ బల్బులు కావాల్సిన వారు గత మూడు నెలలకు సంబంధించిన ఒక కరెంట్ బిల్లును చూపించి నాలుగు 12 వాట్ల బల్బులు, ఒకటి 7 వాట్ల బల్బు లను కేవలం రూ.125కే పొందవచ్చునని చెప్పారు. 60, 100వాట్ల ఎర్ర (ఐసీఎల్) బల్బులు ఉన్నవారు కౌంటర్‌లో ఇచ్చి ఒక్కొక్క బల్బుకు రూ.10 పొందవచ్చునని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రూప్-4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మధిర: నేడు జరిగే గ్రూప్-4 ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ వై.ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. మధిర మండలంలోని ఏర్పాటు చేసిన 13 కేంద్రాల్లో, 3,304 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని చెప్పారు. కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించామన్నారు.

కల్లూరు: మండలంలోని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ప్రతిభ డిగ్రీ కళాశాలల్లో 1344 మంది అభ్యర్థులు గ్రూప్-4 పరీక్షలు రాయనున్నారని కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు, మరల 2:30 నుంచి 5 గంటల వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు ఉదయం 9:45 వరకే అనుమతి ఉంటుందన్నారు.

సేవలు అభినందనీయం



ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

సత్తుపల్లి: ఆర్టీసీలో 35సంవత్సరాలకు పైగా అందించిన సేవలు అభినందనీయమని డిపో మేనేజర్ యూ.రాజ్యలక్ష్మి అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో స్టేషన్ మేనేజర్ గద్దం శ్రీనివాసరావు, వెల్డర్ చేకూరి రామారావుల ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ, ఏఎంఎఫ్ వెంకటనారాయణ, సుబ్బారావు, జయరాజు, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రేమిడిచర్లలో ఆయుర్వేద వైద్య శిబిరం

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో శుక్రవారం బనిగండ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తం రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిబిరంలో పలు వ్యాధులతో బాధపడుతున్న 83 మంది రోగులకు డాక్టర్ వెంకట్‌లాల్ వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమతి, హెల్త్ అసిస్టెంట్ గాంధీరెడ్డి, ఫార్మాసిస్టు శ్రీనివాసరావు, ఏఎన్ఎం సరళ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సామాజిక ఆరోగ్య ఉపకేంద్రంగా రాయమాదారం

ఏన్కూరు: మండలంలోని రాయమాదారంలోని ఆరోగ్య ఉపకేంద్రాన్ని జాతీయ స్థాయిలో సామాజిక ఆరోగ్య ఉపకేంద్రంగా ఎంపిక చేశారు. ఈ సబ్ సెంటర్‌ను దామనగిరి జిల్లా వైద్యాఆరోగ్యశాఖాధికారి నాగరాజు, డాక్టర్ శివకుమార్‌లు శనివారం సందర్శించారు. ఓపీ, ఎన్‌సీడీ, కాన్పులు, రక్తపరీక్షలు మరియు రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్యం, పచ్చదనం తదితర అంశాలలో మోడల్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌గా ఎంపిక చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి రాములు, నిహాస్, ఉపేందర్, పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు జీవో 60 వర్తింపజేయాలి



ఎంపీడీఓ శ్రీనివాసరావుకు సమ్మె నోటీస్ అందజేస్తున్న నాయకులు

చింతకాని: గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ మండల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరావుకు సమ్మె నోటీసును అందజేశారు. వారు మాట్లాడుతూ.. జీవో నంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికై జూలై 6న నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండలరావు, వెంకటేశ్వరరావు, గోపయ్య, జయ, యల్లయ్య, గోపి, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అభయ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పెనుబల్లి : అభయ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దారా కృష్ణారావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మేడా రామారావు, సెక్రటరీగా ఈమని వెంకట్రావు, కోశాధికారిగా దొంతు మాధవరావు, వైస్ ప్రెసిడెంట్‌గా కుర్రే సాంబిరెడ్డిలను ఏన్నుకున్నారు. వీరితో క్లబ్ రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు నరసింహారావు, నగేష్, నరసింహారావు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో అన్నదానం..

తల్లాడ: తల్లాడలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి రత్న మనోహర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, అంబేడ్కర్ కమ్యూనిటీహాల్ సాధన కమిటీ అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, కాంపల్లి రాము, మేడి బసవయ్య, శ్రీనివాసరావు, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

ముదిగొండ: పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఉమాశంకర్ కోరారు. మండల పరిధిలోని పమ్మిలో పీవైఎల్ రాష్ట్రమహాసభల వాల్ పోస్టర్లను శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందులో జులై 4,5 తేదీల్లో రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, అబ్దుల్ రహీం, నరేష్, సైదులు, రవీందర్, నరసింహారావులు పాల్గొన్నారు.

టీ9-60 టిక్కెట్‌పై అవగాహన

కల్లూరురూరల్: ఆర్టీసీ ప్రవేశపెట్టిన టీ9-60 టిక్కెట్‌పై కల్లూరు మండలం కప్పలబంధంలో విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు మహిళలకు అవగాహన కల్పించారు. కేవలం రూ.100లతో 60 కిలోమీటర్ల వరకు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ప్రయాణం చేయొచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

కల్లూరు: కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 60 మంది విద్యార్థులకు శుక్రవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, లయన్స్‌క్లబ్ చైర్మన్ చలువాది నగేష్, ప్రధాన కార్యదర్శి దారా సురేష్, ఉపాధ్యక్షుడు గంగుల నారాయణరావు, లైయన్స్‌క్లబ్ సభ్యులు నరసింహారావు, రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగర్జన సభను విజయవంతం చేయండి



వైరా: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు రామ్మూర్తినాయక్

వైరా/కొణిజర్ల/కల్లూరు/ముదిగొండ: ఈ నెల 2న ఖమ్మం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించే జనగర్జన సభను జయప్రదం చేయాలని పీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు, పొంగులేటి వర్గం జిల్లా నాయకుడు శ్రీనివాసరావు, కిసాన్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బ్రహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్‌బాబు లు పిలుపునిచ్చారు. శుక్రవారం వైరా, కొణిజర్ల, కల్లూరు, ముదిగొండ మండలాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సభకు భారీగా కార్యకర్తలను తరలించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు సంతోష్, రాముడు, నాగరాజు, భాస్కర్, వీరబాబు, పుల్లయ్య, సత్యనారాయణ, విశ్వనాథం శ్రీకాంత్, హుస్సేన్, కాంతయ్య, భాస్కర్ హరీష్, రవికుమార్, నరేంద్రనాయుడు, శ్రీను, చిన్నబాబు, రామకోటయ్య, రంజిత్, నరసింహారావు, బాబు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, వెంకటకృష్ణ, మార్కెండేశ్వరరావు, కృష్ణ, నర్సిరెడ్డి, జమలయ్య, కృష్ణ, వెంకట్రామిరెడ్డి, శ్రీను, సంజీవరెడ్డి, నాగార్జునరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆదినారాయణరెడ్డి, కృష్ణ, వెంకట్రావు, రాంప్రసాద్, రాఘవ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భారీ మోటార్ సైకిల్ ర్యాలీ



బోనకల్: ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

కొణిజర్ల/బోనకల్/చింతకాని: రేపు ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అనుచరులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిజర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, సూరంపల్లి రామారావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంతే కాకుండా బోనకల్ మండలంలోని బోనకల్ క్రాస్ రోడ్డు నుంచి రావినూతల, బోనకల్ గ్రామాల మీదుగా ముష్టికుంట్ల గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్వర్గీయ వైఎస్ఆర్, స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళి అర్పించారు. చింతకని మండలంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాంగ్రెస్ జెండా చేతబట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య, మండల అధ్యక్షుడు దుర్గారావు, పీసీసీ మెంబర్ పైడిపల్లి కిశోర్, నాయకులు కర్నాటి రామారావు, బంధం నాగేశ్వరరావు, తూమాటి నవీన్‌రెడ్డి, రమేష్, భద్రు, కందుల పాపారావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ సభకు రావాలని ఆహ్వానం

తల్లాడ: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే సభకు రాహుల్‌గాంధీ హాజరవుతున్నందున భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ కోరారు. ఈ మేరకు మండలంలోని మల్సూర్‌తండా, తదితర గ్రామాల్లో శుక్రవారం ఇంటింటికీ తిరిగి మహిళా నాయకులతో కలిసి బొట్టుపెట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ సభకు జనం వెళ్లకుండా అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు యత్నిస్తున్నా అవేమీ ఫలించవని చెప్పారు. నయకులు రావి నాగేశ్వరరావు, పగడాల లచ్చిరెడ్డి, గుగులోత్ బాలునాయక్, సైదేశ్వర్‌రావు, హుస్సేన్‌నాయక్, రెడ్యానాయక్, లక్ష్మి, సత్యనారాయణరెడ్డి, రెహమాన్, యోహాన్, ప్రసాద్‌యాదవ్, ఏడుకొండలు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేస్తాం..



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

కారేపల్లి: రేపు ఖమ్మంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేస్తామని మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. శుక్రవారం కారేపల్లిలో పొంగులేటి వర్గీయులు నిర్వహించన బైక్ ర్యాలీ కారేపల్లి పెట్రోల్ బంక్ నుంచి అంబేడ్కర్ సెంటర్, సినిమాహాల్ సెంటర్, బస్టాండ్ సెంటర్‌ల మీదుగా కొనసాగింది. అనంతరం వైఎస్ఎన్ గార్డెన్‌లో ఇమ్మడి తిరుపతిరావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సభకు వెళ్లేందుకు బస్సులు ఇవ్వకుండా నిర్బంధాలకు గురిచేస్తుందన్నారు. అయినా ఆదివారం సభ జయప్రదం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజయాబాయి, గుమ్మా రోషయ్య, ఇమ్మడి తిరుపతిరావు, మల్లేల నాగేశ్వరరావు, సింగరేణి సర్పంచ్ స్రవంతి, మాధారం సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ ఈశ్వరీబాయి, శ్రీను, ఎండీ హనీఫ్, సత్యనారాయణ, షేరు, మాన్‌సింగ్, జగన్, రవికుమార్, సైదులు, హేమ్లా, మల్లేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి



మాట్లాడుతున్న ఉమాశంకర్

కారేపల్లి: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు. శుక్రవారం కారేపల్లిలో బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని, బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఆత్మకమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మండల రైతు బంధు కన్వీనర్ నాగేశ్వరరావు, నాయకులు పిచ్చయ్య, రాంబాబు, వీరన్న, పుల్లారావు, పద్మావతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ మండలాధ్యక్షుడు పంబి సాంబశివరావు సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారిలో వెంకటాపురం గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ మాజీ అధ్యక్షుడు రమేష్‌తో పాటు పలువురు ఉన్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మొగిలి అప్పారావు, నాయకులు పుల్లారెడ్డి, రాము, చిరంజీవి, రవి, బాలశౌరి, తదితరులు ఉన్నారు.

కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కల్లూరు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు వాటర్, మజ్జిగ ప్యాకెట్లను బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. వీటిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వితరణగా అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, డాక్టర్ లక్కినేని రఘు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, సర్పంచ్‌లు నామారాధమ్మ, ప్రసాద్, సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సుబ్బారావు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



ఎర్రుపాలెం: మాట్లాడుతున్న కోటేశ్వరరావు

సత్తుపల్లిటౌన్/ఎర్రుపాలెం: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసి వెంటనే చేపట్టాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మాధవరావు, యూటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లిలో, ఎర్రుపాలెంలోని మీనవోలు గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సంఘం మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎందరో ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతులు లేకుండానే ఉద్యోగ విరమణ చేస్తున్నారని, ఈ దుస్థితి విద్యాశాఖలోనే నెలకొని ఉందన్నారు. పాఠశాలల్లో ఖాళీ పోస్టులను వెంటనే విద్యా వాలంటరీలతో భర్తీ చేసి డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలన్నారు. సమావేశంలో నల్లంటి నర్సయ్య, శ్రీకాంత్, లక్ష్మయ్య, పవన్, ఆదిశ్యామకృష్ణ, బి.మధుసూదనరాజు, మండల కమిటీ అధ్యక్షుడు నాగరాజు, పాఠశాల హెచ్ఎం బేగం, సంఘం నాయకులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, అజయ్ కుమార్, వెంకటకృష్ణ, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.